# గంగానమ్మ



విజయ

# గంగానమ్మ

## నవలిక

## విజయ

స్వేచ్ఛా సాహితి
హైదరాబాద్
2008

# గంగానమ్మ నవలిక

**విజయ**

**Ganganamma**

By Vijaya

January 2008

స్వేచ్ఛా సాహితి ప్రచురణ

**వెల : రు. 15**

**ప్రతులకు, వివరాలకు :**
ఎన్. వేణుగోపాల్,
జి1, మైత్రీ రెసిడెన్సీ, 3-6-394,
స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029

అన్ని ప్రముఖ పుస్తక షాపుల్లో

కంపోజింగ్, లే అవుట్ :
సి. రాజశేఖర్

ముద్రణ :
చరిత ఇంప్రెషన్స్, ఆజమాబాద్, హైదరాబాద్.

# కడలి అలల హోరు

తెలుగుసీమలో సముద్రతీరంలో, మరీ ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల సముద్రతీర ప్రాంతంలో చాల సంవత్సరాలుగా మత్స్యకారుల ఆందోళనల గురించి వార్తలు వస్తున్నాయి. ప్రకృతితో, సముద్రంతో నిత్యం పోరాడినట్టుగానే, నానాటికీ తమ జీవనాన్ని దుర్భరం చేస్తున్న పాలకవిధానాలతో కూడ మత్స్యకారులు పోరాడవలసి వస్తున్నది. ఈ పోరాటంలో అదనంగా పాలక హింసకు బలికావలసి వస్తున్నది.

చేపల వేటలోకి మరపడవల, బడావ్యాపారుల, బహుళజాతి సంస్థల ప్రవేశం, పట్టణాల విస్తరణ వల్ల, సముద్రతీరంపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల డేగ కళ్లు పడడం వల్ల కుంచించుకుపోతున్న జీవన క్షేత్రం, చేపల వ్యాపారంలో అంతకంతకూ పెరిగిపోతున్న మధ్య దళారీల, పెట్టుబడిదారుల ప్రాబల్యం, సముద్రతీరంలో దేశదేశాల సంపన్నుల కోసం విలాసకేంద్రాలు, ఉద్యానవనాలు, క్రీడా వసతులు, చిన్నా పెద్దా ఓడరేవులు నిర్మిస్తూ తీరంలోని మత్స్యకారులను అక్కడినుంచి వెళ్లగొట్టడం, నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడ చేయకపోవడం, మత్స్యకారుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం గాని, సముద్రం మీదకి వెళ్లే మత్స్యకారుల జీవన భద్రత కోసం గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వంటి అనేక సమస్యలతో మత్స్యకారుల జీవితం అల్లకల్లోలమవుతున్నది. విశాఖపట్నం సమీపంలోని గంగవరంలో పోలీసు కాల్పులలో ఒక మత్స్యకారుడు చనిపోవడం అక్కడి ప్రజాందోళన మీద విపరీతమైన నిర్బంధం అమలు కావడం ఈ సంక్షుభిత జీవితానికి ఒకానొక చిహ్నం మాత్రమే. సముద్రం మీద తేలిన చిన్న మంచుగడ్డ లోపలి మహాపర్వతాన్ని చూపినట్టుగా, అగ్నిపర్వత శిఖరాన సన్నని పొగ లోపల కుతకుత ఉడుకుతున్న మహోగ్ర లావా సంచలనాన్ని చూపినట్టుగా గంగవరం ఆందోళన, కాల్పులు మత్స్యకారుల జీవితంలో నిర్మాణమవుతున్న ఉప్పెనకు అద్దం పడుతున్నాయి.

ఆ ఉప్పెన గుణాత్మక పరిణామానికి లోనయి తీరం మీద విరుచుకుపడడానికి వెనుక సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆ చరిత్రలో మానవసంబంధాల ఘర్షణలు, ఉద్వేగాలు, ప్రేమలు, ద్వేషాలు, సంతోషాలు, విచారాలు, ఆకాంక్షలు, విజయాలు, పరాజయాలు ఎన్నో ఉన్నాయి. ఆ మానవసంబంధాలను సజీవంగా, సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలంటే కాల్పనిక చిత్రణ తప్పదు.

ఆ మత్స్యకారుల జీవితంలోని సంక్షోభానికి గల అనేక కోణాలను ఒక కుటుంబ నేపథ్యం నుంచి కాల్పనికంగా, కళాత్మకంగా, విశ్వసనీయంగా చిత్రించిన నవలిక ఇది. ఈ గంగానమ్మ ఒక వ్యక్తి మాత్రమే కాదు. ఒక రకంగా మొత్తం మత్స్యకారుల సామాజిక స్థితికి ప్రతీక. ఒక వ్యక్తి జీవితంలో బాల్యం నుంచి ప్రారంభించి ఒకటి రెండు దశాబ్దాలలో జరిగిన కథను చెప్పడం ద్వారా ఈ రచయిత మత్స్యకారుల జీవితంలోని, సంస్కృతిలోని అన్ని అంశాలనూ స్పృశించారు. ఒక విశాలమైన కాన్వాస్‌పై పరిమిత చిత్రణతోనే అయినా అపరిమిత ఆలోచనా స్ఫోరక జీవిత దృశ్యాన్ని రూపుకట్టారు.

ఈ నవలికను ప్రచురించడానికి అనుమతి ఇచ్చిన రచయితకు కృతజ్ఞతలు తెలుపుతూ, తెలుగు పాఠకులకు సగర్వంగా సమర్పిస్తున్నాము.

**- స్వేచ్ఛా సాహితి**
డిసెంబర్ 15, 2007

# గంగానమ్మ

గంగానమ్మ నడుస్తోంది. నెత్తి మీద గంప. గంపలో చేపలు. నుదుటికి సూర్యునంత ఎఱ్రటిబొట్టు. చుట్ట కాల్చీ కాల్చీ నల్లబడ్డ పెదవులు. జుంకాల బరువుతో కన్నం పడి వేలాడుతున్న చెవులు. చెవి అంచునే మరో రెండు కన్నాలు. ఒక దానిలో గిల్టు నగ, మరో దానిలో పుల్లలు. ముక్కుకు ముక్కెర. నడిచీ నడిచీ గట్టిబడ్డ శరీరం. లావూ కాదు, సన్నమూ కాదు. సముద్ర గాలికి నల్లబడ్డ రంగు. కాళ్లకు పట్టేసి ఉన్న పట్టీలు. కాలి వేళ్లకి మట్టెలు. అరిగిపోయి కన్నాలు పడ్డ చెప్పులు వేసుకుని గంగానమ్మ నడుస్తోంది.

బంగాళాఖాతం సముద్ర తీరంలో ఉత్తరాంధ్రలో ఒక పట్టణం. పధ్నాలుగు మత్స్యకారుల పల్లెలున్న ప్రాంతం. రేవు, దాంతో పాటు పరిశ్రమలూ వచ్చి ఈ పల్లెలన్నింటినీ కలిపేసి మింగేసాయి. పట్నంగా మార్చేసాయి. అది మత్స్యకారుల పల్లె ప్రాంతం అనే విషయం బహుశా ఇప్పుడెవరికీ గుర్తు లేదు. పల్లెలలాగే ఉన్నాయి. పట్నం పెరిగిపోయింది. తన అందానికి అడ్డు వచ్చింది కాబట్టి గుడిసెలు తీసేసి సిమెంటు ఇళ్లు కట్టించింది. దాంతో ఆ పల్లెలు మురికిపేటలుగా మారాయి. బతుకు బాగుపడలేదు. కానీ పల్లె బతుకు మారింది. పట్నం విలాసం వచ్చి పడింది. పల్లె ప్రజ పట్నం ప్రజ కాలేకపోయారు. కాకుండానూ ఉండలేకపోయారు. ఇన్నేళ్లుగా ఈ సంకర బతుకు బతుకుతున్నారు. ఉన్నవి చాలా పోయినా లేనివి చాలా వచ్చినా సంప్రదాయం చెక్కు చెదరలేదు. అమ్మవార్లు ఉన్నారు. పూజలున్నాయి. పూనకాలున్నాయి. కుల పెద్దల అధికారం ఉంది. పురుష పెత్తనం ఉంది. ఈ బతుకు సాగరంలో నడుస్తున్న గంగానమ్మ ఒక కెరటం.

గంగానమ్మ పుట్టుక సాధారణమైనదే. కానీ ఆమె పుట్టిన సమయం ఆ మత్స్యకారుల జాతికి అసాధారణమైనది. సరిగ్గా ముప్పై రెండు సంవత్సరాల క్రితం ఆ పట్టణంలో పరిశ్రమలు ప్రారంభమయాయి. ఆనాటికి ముప్పయి సంవత్సరాలుగా ఉన్న రేవుతోనే పట్నం మారసాగింది. బ్రిటిష్ వాళ్లు శతాబ్దం ప్రారంభంలో కట్టించిన రేవును భారత ప్రభువులు పెట్టసాగారు. క్రమేపీ ఈ పరిశ్రమలు ఆ పట్టణాన్ని నగరంగా మార్చాయి. ఇవి ఆ ఊరి ప్రజలకు పెద్ద ఉద్యోగాలు ఇవ్వలేదు. పెద్దవన్నీ మిగతా జిల్లాల నుంచీ వచ్చిన వాళ్లు సంపాదించుకున్నారు. కార్మిక పని మాత్రం స్థానికులకు దక్కింది. జాతుల్లో వెనుకబడిన

జాతైన మత్స్యకారులకు ఈ పరిశ్రమల్లో దొరికినది రోజు కూలే. కొద్ది మంది మాత్రం పర్మనెంటు మజ్దూర్ ఉద్యోగం సంపాదించారు. ఈ అన్ని పరిశ్రమల కంటే సముద్ర ఉత్పత్తుల ఎగుమతి ప్రారంభం కావడం ఈ సంప్రదాయ మత్స్యకారుల జీవన స్థాయిని దిగజార్చింది. భారత పాలకులు క్రమేపీ పెట్టుబడిని పెంచుకుంటూ వచ్చారు. దక్షిణ భారతదేశంలో కేరళలో కొచ్చిన్, తమిళనాడులో మద్రాస్‌ల తరువాత విశాఖపట్నంలో మరపడవలతో చేపల వేట ప్రారంభం అయింది. కొద్దిపాటి మరపడవలతో ప్రారంభమయిన ఈ ఫిషింగ్ పరిశ్రమలో ఇప్పుడు నాలుగైదు వందల మరపడవలు, వందకు పైగా ట్రాలర్‌లూ ఉన్నాయి. మత్స్యకారులుగా పుట్టి పెరిగిన కొద్ది మంది అదీ ఇదీ చేసి మరపడవలు సంపాదించుకున్నారు. కానీ ఈ పరిశ్రమలో ఆధిపత్యం వేరే రాష్ట్రాల నుంచీ, వేరే జిల్లాల నుంచీ వచ్చిన వారిదే. శీతల గిడ్డంగులు, కార్మికులను పెట్టుకుని తమిళులు, మలయాళీలూ కొద్ది మంది భారీగా ఎగుమతులు చేస్తున్నారు. వీరి పెట్టుబడి కోట్లల్లో ఉంటుంది. వీరి కంపెనీలలో పని చేసే కార్మికులు కూడా వారి రాష్ట్రాల నుంచి తెచ్చుకున్న వాళ్లు. ముఖ్యంగా మహిళలు. ఇక రాష్ట్రంలో దక్షిణ కోస్తా జిల్లాల నుంచి వచ్చిన సంపన్నులూ, జిల్లాలో అగ్రకుల సంపన్నులూ వీరి తరువాత స్థానం సంపాదించుకున్నారు.

మరపడవలలో పెద్ద వలలు వాడతారు. సిల్కు వలలు వాడతారు. చేపలు వీటికి ఇట్టే చిక్కుకుంటాయి. నాలుగైదు మరపడవలు సముద్రంలో తిరిగిన రోజున మత్స్యకారుల నోటి కాడ కూడు పోయినట్టే. ప్రభుత్వ చట్టాల ప్రకారం మరపడవలు తీరం నుంచీ ఆరు కిలోమీటర్‌లు ఆవలనే చేపల వేట చేయాలి. ట్రాలర్‌లు పన్నెండు కిలోమీటర్‌ల ఆవల చేయాలి. కానీ వీటిని పాటించేది ఎవరూ? పాటించకపోతే పట్టించుకునేది ఎవరు? చేపల వేట తగ్గడంతో పాటు మత్స్యకారులకు మరో ఇబ్బందిని కూడా తీసుకువచ్చాయి ఈ మరపడవలు. యంత్రాలు సృష్టించిన ఈ కల్లోలం గంగానమ్మ చిన్న వయసులో అనుభవంలోకి వచ్చింది.

అప్పుడు గంగానమ్మకు ఐదు సంవత్సరాలు ఉండవచ్చు. ఉదయం ఏడు గంటల సమయం. తోటి పిల్లలతో కలిసి ముందు రోజు ముగిసిన పండగ విశేషాలు చెప్పుకుంటున్నారు. మూడు రోజుల పండగలో కర్రసాము, కత్తిసాము మొదలయిన ఆటలూ పాటలూ ఎన్నో సాగాయి. కర్రసాము చేసేటప్పుడు ఆ కర్రనే చూడడం గంగానమ్మకు చాలా ఇష్టం. కర్ర వేగంగా తిరుగుతుంటే గాలి వీచినట్టే అవుతుంది. కంటికి కనబడదు కూడా. అది చాలా వింతగా అనిపిస్తుంది గంగానమ్మకి.

అది పోలమ్మ పండగ. పధ్నాలుగు ఊళ్ల పండగ. మత్స్యకారుల జాతిలో ఈ ప్రాంతంలో ప్రధానంగా నాలుగు కులాలు ఉన్నాయి. వాడబలిజ, జాలరి, అగ్నికుల క్షత్రియ, పల్లీ. వీరందరికీ పోలమ్మ పెద్ద అమ్మవారు. ఇంటింటికీ ఆరేడుగురు అమ్మవార్లు ఉంటారు.

కొన్ని కుటుంబాలకు కలిపి ఒక అమ్మవారు కూడా ఉంటుంది. తరువాత్తరువాత హిందూ మత ప్రభావం వల్ల హిందూ మత దేవుళ్లూ దేవతలూ వీరి నమ్మకాలలో ప్రవేశించారు. కానీ నిజానికి వీరి మూల ఆరాధ్య దైవాలు అమ్మవార్లే. ఇది ఆదివాసుల సంప్రదాయాన్ని పోలి ఉంటుంది.

మంగళవారం పోలమ్మ ప్రత్యేక దినం. మంగళవారం ముందు రోజు తొలేలు జరిగింది. మంగళవారం నాడు పండుగలో అనేక రకాల ఆటలు, పాటలు, దుకాణాలూ ఉంటాయి. కర్రసాముకు మత్స్యకారులు పెట్టింది పేరు. యువకులు ప్రత్యేకంగా అనుభవజ్ఞుల దగ్గర నేర్చుకుంటారు. ఇరవై, ముప్పై మంది వలయంగా ఉండి కర్రసాము చేస్తుంటే చూడడానికి ఎంతో బాగుంటుంది. ఇంకా పెద్ద తాళాలు వాయిస్తూ పాడే పాటలు ఉంటాయి. కొమ్ములు చుట్టుకుని, డప్పుల వాయిద్యానికి అనుగుణంగా నాట్యం చేస్తారు. దేవుళ్ల మాదిరిగా వేషాలు వేసుకుని బండి మీద కూర్చుని ఊరేగుతారు. ప్లాస్టిక్ బొమ్మలు, మట్టి ముంతలు అమ్ముతారు. చెరుకు, మిఠాయి అమ్ముతారు. గొప్ప సందడిగా ఉంటుంది. కొత్త బట్టలు వేసుకుని పిల్లలు, పెద్దలూ అంతా జాతరలో సరదాగా తిరుగుతారు. యువతీ యువకుల మధ్య చూపుల పలకరింపులు నడుస్తూంటాయి. దూర గ్రామాల నుంచీ బంధువులు పండుగలకు ఒకటి, రెండు రోజుల ముందే వస్తారు. అంతా కలిసి ఆ మూడు రోజులూ ఆ వేడుకలలో గడుపుతారు.

'కర్ర గాలిలోని తిరుగుతుంతే భలేగుంతది కదా' అంటోంది గంగానమ్మ తన స్నేహితురాలు దాసమ్మతో.

'అవునోలె' అని దాసమ్మ ఇంకా ఏదో అనబోతుంటే

'ఓరి నాయనోరి నాయనో! నాయనా! ఇప్పుడు నాను ఎలాగ సేసీదీ? ఏటి తినీది?' అంటూ శోకాలు వినిపించాయి. తల ఎత్తి చూస్తే తల్లి ఇంటిలో నుంచీ బయటకు వచ్చి సముద్రం వైపు పరుగులు తీస్తోంది శోకాలు పెడుతూ. సరదా కరిగిపోయి గంగానమ్మ ఒక్క ఉదుటున లేచి తల్లి వెనకే పరిగెత్తింది. సముద్రం దగ్గరకు వెళ్లేటప్పటికి తండ్రి, మరి కొందరూ హడావుడిగా మాట్లాడుకుంటున్నారు.

'ఎంత చిరికిపోనాదెంత చిరిగిపోనాదో' అంటూ తల్లి ఆ పక్కన పడి ఉన్న చేపల వల దగ్గరకి వెళ్లి కూలబడింది.

'నువ్వొలకోయే' అని విసుక్కున్నాడు నాన్న అమ్మని.

కాసేపు గడిచిన తరువాత గంగానమ్మకు అర్థమయింది. తమ 'ఆస్తి' పోయింది. వల చిరిగిపోయింది. నాన్న వేట చేస్తుంటే ఆ పక్కగా మరబోటు వెళ్లడంతో నీటిలో ఉన్న వల దాని వేగానికి చిక్కుకుని చిరిగిపోయింది.

ఎన్నో సంవత్సరాల పాటు కూడబెట్టిన డబ్బుతో కొన్న వల ఇది. కొంత అప్పు కూడా

చేసాడు. మరో ఐదారుగురిని కలుపుకుని జట్టు తయారు చేసుకుని వేట మొదలుపెట్టాడు. ఎంత నష్టం! ఎలా పూడ్చుకోవడం? గంగానమ్మ తండ్రి తల పట్టుకుని ఈసురోమంటూ ఇసకలో కూలబడి ఉన్నాడు. జట్టులో రైతులు ఓదార్పుగా మాటలు చెబుతున్నారు. గంగానమ్మకు ఏం చేయాలో అర్థం కాలేదు. ఇప్పుడు తమకు ఏమవుతుంది? తల్లి దగ్గరకు వెళ్లి పక్కనే కూర్చుంది.

అమ్మ ఏడుస్తూనే ఉంది. కూతుర్ని చూసి దగ్గరకు తీసుకుంది. 'ఎలాగయిపోనాదే తల్లో' అంటుంటే గంగానమ్మకు కూడా ఏడుపు వచ్చింది. తల్లితో కలిసి ఏడవసాగింది. ఎదురుగా సముద్రం నిండా నీళ్లు. తీరంలో గుండెలో కల్లోలం నుంచీ కంటి నిండుగా పారుతున్న కన్నీళ్లు.

'ఆస్తి' అంటే చిన్న పడవ. వల. రెండు కొమ్మలు, అంటే చెక్కలు కలిపి 'మడిస్తే' తయారయేదే పడవ. చెక్క తెడ్లతో నడుపుతారు. సాదా నూలు దారంతో తయారయిన వలను ప్రతీ రోజూ 'పొత్తుకోవాలి'. సముద్రంలో విడిచినప్పుడు చేపలు కొరుకుతాయి. రాళ్లకు తగిలి కూడా చిరుగుతాయి. చిరిగిన చోట దారంతో అతుకులు వేసుకోవాలి.

మార్చి నెల. చేపలు సమృద్ధిగా దొరికే సమయం. శివరాత్రి పండుగకు ముందూ వెనకా ఈ కాలం మత్స్యకారులకు వేట పండుగలానే జరుగుతుంది. అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో టీ తాగి వేటకు వెళతారు. తెల్లవారి ఆరు, ఏడు గంటలకు తిరిగి ఒడ్డుకు చేరుకుంటారు. పెద్ద చేపలు షావుకారుకూ ఇతరులకూ అమ్ముతారు. చిన్న చేపలు వాటాలు వేసుకుని ఇళ్లకు తీసుకువెళతారు. ఈ సమయంలో చాలా వరకూ 'కానాగద్త' చేప దొరుకుతుంది. ఈ ప్రాంతపు ప్రత్యేక జాతి చేప ఇది. దీని శాస్త్రీయ నామం కూడా ఇదే. చాలా మందికి సొంత పడవలు ఉండవు. గంగానమ్మ తండ్రిలా పడవ సమకూర్చుకున్న వారితో మరో ఐదారుగురు కలిసి జట్టుగా ఏర్పడతారు. ఈ 'రైతు'లకు వాటాలు పంచి పడవ యజమాని మిగిలినది అమ్ముకుంటాడు. వేట నుంచీ వచ్చి, చద్దన్నం తిని, వలలు పొత్తుకుంటారు. మధ్యాహ్నం అన్నం తిని నిద్రపోతారు. సాయంత్రం పూట రోడ్డు మీద కూర్చుని, పిచ్చా పాటీ మాట్లాడుకుంటారు. చిరుతిళ్లు తింటారు. సారా తాగుతారు. వేటలో సంపాదించిన డబ్బులు చాలా వరకూ తాగుడుకే ఖర్చయిపోతాయి. తాగి వచ్చి భార్యను కొట్టడం సాధారణ కృత్యం. ఇది సమాజంలో మామూలుగా జరిగే విషయమే అయినప్పటికీ యంత్రీకరణతో ఏర్పడ్డ జీవన కల్లోలం వల్ల ఎక్కువయి ఉండాలి.

స్త్రీలు ఉదయమే లేచి ఇల్లు గుమ్మం శుభ్రం చేసుకుని, నీళ్లకు బయలుదేరతారు. పక్కన మహా సముద్రం ఉన్నా తాగే నీళ్ల కోసం దూరం వెళ్లవలసిందే. వీధి కుళాయిలో మధ్యాహ్నం నీళ్లు వచ్చినప్పుడు పట్టుకుని ఉంచుకున్నవి ఉంటే ఉన్నట్టు. లేదంటే తిప్పలే. దగ్గరలో పెద్ద పెద్ద భవంతుల వారిని అడుక్కోవడమో లేదా పారుతున్న నీటి గొట్టం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=258**

* * *